www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 13 మే 2023
5
చిత్తూరు

క్రీడలు కాస్ట్లీ...

ఇన్‌ఛార్జి కోచ్‌ను ప్రశ్నిస్తున్న క్రీడాకారులు

జిమ్‌లో తగిన వ్యాయామ పరికరాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాసేపు ఆహ్లాదకరంగా క్రికెట్, వాలీబాల్, బ్యాట్‌మెంట్, షటిల్ ఆడాలంటే డబ్బులు చెల్లించాల్సిందే... స్పోర్ట్స్ అథారిటీ అండ్‌లో నడుస్తున్న క్రీడామైదానాలు, స్విమింగ్ పూల్స్ ప్రైవేట్‌పరం అయిపోయాయి. ప్రైవేటు వ్యక్తులు అమాతంగా రేట్లు పెంచేస్తున్నారు. ఒకప్పటిలాగా మన నగర, పట్టణాల సమీపంలోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడామైదానాల్లో ఇష్టమొచ్చిన్నట్లు చమటలు కారేలా వ్యాయమం, క్రీడాలు ఆడటానికి వీలేదు. ప్రైవేటీకరణలో భాగంగా క్రీడా మైదానాలు కాస్ట్లీగా మారిపోయాయి.

జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ అండర్‌లో నడిచే స్మిమింగ్ పూల్ కాస్తా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టారు. స్పోర్ట్స్ అథారిటీ చేతుల్లో ఉన్నప్పుడు 14సంవ్సరాల లోపు బాల, బాలికలకు నెలకు రూ.1000లుంటే ప్రస్తుతం అది కాస్తా రూ.2 వేలకు చేరింది. 15 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు నెలకు రూ.3వేలు వసూలు చేస్తున్నారు. గంట స్మీమ్‌కు రూ.200 నుండి 300 వసులు చేస్తున్నారు. స్పోర్ట్స్ అథారిటీ వారిని అడిగితే మాకేం సంబంధం లేదంటున్నారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న సమయంలో చిత్తూరు మెసానికల్ క్రీడామైదనంలో ఏర్పాటు చేసిన స్మిమింగ్ పూల్‌కు వేసవి సెలవుల్లో పేద, మధ్య తరగతి పిల్లలు తక్కువ ఫీజులు కావడంతో రోజుకు 50 నుండి 70 మంది వరకు వచ్చారు. ప్రైవేట్ నిర్వహణలో మూడురెట్లు పెరగడంతో ఈత నేర్చుకోవడం కోసం వచ్చే పిల్లల సంఖ్య 20 నుంచి 30 లోపు మాత్రమే నెలకు రూ.2000 నుంచి రూ.3000లు చెల్లించే ఆర్థిక స్థోమత ఉన్న వారు మాత్రమే వస్తున్నారు. ఆర్థిక స్తోమత లేని పేద, మధ్యతరగతి పిల్లలు సమీపంలోని బావులు, వంకలు వాగుల్లో ఈత నేర్చుకోవడం కోసం వెళ్ళుతున్నారు.

అలాగే జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం ప్రైవేట్ వ్యక్తులు అప్పగించారు. గతంలో స్పోర్ట్స్ అథారిటీ నిర్వహణలో ఉన్న సమయంలో ఇన్‌డోర్ స్టేడియం షటిల్, క్యారమ్స్ ఇతర ఇండోర్ క్రీడలకు స్పోర్ట్స్ అథారిటీ నిర్ణయించిన ధరలకు ఇచ్చేవారు. దీన్ని కూడా ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడంతో ప్రైవేట్ యాజమన్యం నిర్ణయించిన డబ్బులు చెల్లించే స్తోమత లేని అనేక మంది క్రీడాకారులు ఇండర్ స్టేడియం వదిలి బహిరంగా అడుకుంటున్నారు. ప్రభుత్వాలు చివరకు క్రీడా రంగాన్ని కూడా ప్రైవేట్‌పరం చేయడం వల్ల పేద క్రీడాకారులు క్రీడా మైదానాలకు దూరమై క్రీడాల పట్ల ఆసక్తి తగ్గిపోతుందని క్రీడాకారులు, కోచ్‌లు అభిప్రయం వ్యక్తం చేస్తున్నారు.

జిమ్ పరికరాలు నగరికా....

స్పోర్ట్స్ అథారిటి నేతృత్వంలో నడస్తున్న చిత్తూరు జిమ్ పరికరాలను పర్యాటక శాఖ మంత్రి ఆదేశాల మేరకు నగరికి తరలించేందుకు శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పూనుకోవడంతో క్రీడాకారులు అడ్డుకున్నారు. ఇన్‌ఛార్జి కోచ్ బాలాజీ ప్రభుత్వఆదేశాల మేరకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. చిత్తూరు జిమ్‌కు రోజుకు 50 నుంచి 70మంది వరకు వస్తున్నారని ఉన్నఫలంగా తరలించడం ఏమిటని క్రీడాకారులు జిమ్ పరికరాలను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో వాహనాన్ని ఎక్కించిన పరికరాలను తిరిగి జిమ్‌లో పెట్టించారు. నగరికి అవసరమైతే కొత్త పరికారాలు కొనుగోలు చేసుకోవాలే తప్ప జిల్లా కేంద్రంలో ఉన్న జిమ్‌లో వాడుతున్న వ్యాయామ పరికరాలను నగరికి తరలించడం ఏమిటని క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు.

జిమ్ పరికరాల తరలింపును అడ్డుకుంటున్న క్రీడాకారులు

ఏనుగుల దాడిలో ఇద్దరు కూలీలు మృతి

భయాందోళనలో చుట్టుపక్కల గ్రామస్తులు

మృతులు ఉషా, శివలింగం

ప్రజాశక్తి - కుప్పం

ఏనుగుల దాడుల్లో ఇద్దరు కూలీలు ఉషా (42), శివలింగం (56) మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం మల్లానూరు పంచాయతీలో శుక్రవారం వేకువజామున చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా... కుప్పం మండలం, మల్లానూరు పంచాయతీలో ఏనుగుల దాడిలో పర్తిచేను గ్రామానికి చెందిన ఉషా(42) కూలి పనుల కోసం ప్రతిరోజూ బెంగళూరుకు జీవనోపాధి కొరకు వెళుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే శుక్రవారం వేకువజామున యధావిధిగా బెంగళూరు వెళ్లడానికి మల్లానూరు రైల్వే స్టేషన్‌కు కాలినడకన తన ఊరు నుండి వస్తున్న క్రమంలో ఎటు నుంచి ఏనుగులు వచ్చాయో తెలియదు గానీ ఒక్కసారిగా దాడి చేయడంతో అక్కడికక్కడే ఆమె మతి చెందింది. ఆమె భర్త ఇటీవల మూడు సంవత్సరాలు క్రితం ప్రమాదవశాత్తు మరణించడంతో తన ముగ్గురు పిల్లలను పోషించుకునేందుకు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. ఆమె ఏనుగుల దాడిలో మృతిచెందడంతో పిల్లలు అనాధలయ్యారని గ్రామస్తులు వాపోయారు. అదే గ్రామ పంచాయతీ సప్పానికుంట గ్రామానికి చెందిన శివలింగం (56) పొలం పనుల కోసం ఉదయం తన పొలానికి వెళుతున్న సందర్భంలో రెండు ఏనుగులు దాడి చేశాయి. దీంతో అక్కడికక్కడే మృతిచెందారు. అతినికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒకేరోజు రెండు ఘటనలు జరగడంతో విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఏ సమయంలో ఏనుగులు వచ్చి ఇళ్లమీద పడతాయోనన్నది వారి ఆవేదన. ఇకనైనా అటవీ శాఖ అధికారులు ఏనుగులు గ్రామాలమీదకు రాకుండా కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున ఒక్కో మృతుని కుటుంబానికి పది లక్షల పరిహారం అందించాలని కలెక్టర్‌కు లేఖ రాశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వికోట: మండల పరిధిలోని అటవీ సరిహద్దు గ్రామాల వైపు ఒంటరి ఏనుగు సంచరిస్తోందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. క్రిష్ణగిరి నుండి వి.కోట మండల పరిధిలోనికి ఒక ఒంటరి ఏనుగు ప్రవేశించిందన్న జిల్లా అధికారుల నుంచి అందిన సమాచారం మేరకు స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులు గ్రామాలలో దండోరా మూలంగా అందరి ప్రజలకు సమాచారం చేరవేయాలని అటవీ అధికారులు ఆదేశించారు. ప్రజలు ఎట్టి పరిస్థితులలో ఒంటరిగా గ్రామాలు దాటి ప్రయాణం చేయకూడదని, కేవలం గుంపులుగా మాత్రమే ప్రయాణం చేయాలన్నారు. ఈవిషయంగా పంచాయతీ సర్పంచులు సరిహద్దు గ్రామాల్లో మైకులలో ప్రచారం చేయాల్సిందిగా తెలిపారు. ఉదయం 7 గంటల లోపల, సాయంత్రం 6 గంటలపైన అటవీ ప్రాంతంలో ప్రయాణం చేయకూడదన్నారు. గ్రామాలలో ఏదైనా అవాంఛిత సంఘటనలు జరిగితే సంబంధిత అధికారులు సత్వరం స్పందించాలని సూచించారు.

ఏనుగుల దాడిలో మృతులకు

రూ.10 లక్షల పరిహారం

చిత్తూరుఅర్బన్: కుప్పంలో ఏనుగుల దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. ఒక్కరోజులో సాధారణ పరిహారం పంపిణీ చేయాలని, మిగిలిన మొత్తాన్ని త్వరితగతిన అందజేయాలని తెలిపారు. సాధారణంగా రూ.5లక్షల పరిహారం చెల్లిస్తుండగా ఈఘటనలో రూ.10లక్షల చెల్లించాలని మంత్రి సూచించారు. శనివారం బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయల చెక్కు ప్రభుత్వం నుంచి అందజేశారు. కుప్పం అటవీ ప్రాంతంలో ఏనుగులు తిరుగుతున్నందున ప్రజలందరినీ గురువారం అటవీశాఖ అప్రమత్తం చేసింది. మరోపక్క గురువారం రాత్రంతా అనేక ప్రాంతాల్లో గస్తీ నిర్వహించింది. గురువారం రాత్రి ఏనుగులు దాడి అనంతరం అటవీశాఖ అధికారలు అప్రమత్తమయ్యారు.

100 శాతం నమోదు తప్పనిసరి

పునః ప్రారంభ సమయానికి పూర్తిస్థాయిలో అటెండెన్స్ ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పాఠశాలలలో ఉండాల్సిన విద్యార్థులు ఎవరూ బయట ఉండకూడదని ఆ విధంగా ఎంపీడీఓలు విద్యాశాఖ అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్లు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకట రమణా రెడ్డిలతో కలసి క్షేత్రస్థాయిలో ఎంపీడీఓలు, ఎంఈఓలు, సిఆర్‌పిలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం కింద బడి ఈడు పిల్లలందరూ విద్యను అభ్యసించాలని, ఏ విద్యార్థి బడి బయట ఉండరాదని తెలిపారు. జూన్ 10 నాటికి 100% నమోదు జరగాలని, పాఠశాలల పునః ప్రారంభం రోజున వారందరూ పాఠశాలలలో హాజరు అయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధింత అధికారులపై ఉందన్నారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంటి వద్ద ఉంటే వారు పునఃశ్చరణ తరగతులకు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు.

కెనరా బ్యాంకులో పంట రుణాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కెనరా బ్యాంకు తిరుపతి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో 'రుణమేళా' కార్యక్రమం శుక్రవారం ప్రభాగ్రాండ్ ఇన్ హోటల్‌లో నిర్వహించారు. ఈ లోన్ మేళాకు రైతులు, మ్యాంగో రైతులు, మ్యాంగో పల్ప్ పరిశ్రమ, ఫౌల్ట్రీ పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమ, ఇతర స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న కెనరా బ్యాంక్ విజయవాడ సర్కిల్ జీఎం.రవివర్మ మాట్లాడుతూ రైతుల పంట రుణాలకు, చిన్న, పెద్ద తరహా పరిశ్రమల రుణాలకు, గోల్డ్, హౌసింగ్ రుణాల కోసం కెనరా బ్యాంకు తమ కస్టమర్ల కోసం సులభతరమైన నియమ నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. లోన్ కస్టమర్లు, డిపాజిట్‌దారులు, అకౌంట్ హోల్డర్స్ శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా బ్యాంకు సిబ్బంది పనిచేస్తారని తెలిపారు. ఈ రుణమేళా నిర్వహించిన గురువారం సుమారు రూ.75కోట్ల రుణాల కోసం దరఖాస్తులు స్వీకరించడం విశేషమన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు తిరుపతి ప్రాంతీయ కార్యాలయం ఏజీయం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెనరా బ్యాంకు జిఎం రవివర్మ

సకాలంలో వేరుశనగ విత్తనాలు పంపిణీ

ఉద్యాన పంటల అభివృద్ధికి తోడ్పాటు..
పట్టుపురుగుల పెంపకానికి మరింత ప్రోత్సాహం
చేపల అభివృద్ధికి స్టాళ్లను ఏర్పాటు: కలెక్టర్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ రంగాల అభివద్ధికి ఇప్పటికే నిర్ణయించుకున్న ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ వ్యవసాయ అనుబంధరంగాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ప్రధానంగా ఉద్యాన పంటలకు సంబంధించి రైతుకు గిట్టుబాటు ధరలు వచ్చేందుకు ఎంతగానో కషి చేస్తుందని ఇందులో భాగంగా జిల్లాలో ప్రధానంగా పండించే తోతాపురి మామిడి రకానికి ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో నిర్ణయించిన ప్రణాళికలు అమలు అయ్యేలా చూడాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి మధుసూదన్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ప్రశ్నించారు. దీంతో పాటు జిల్లాలో ఇతర ఉద్యాన పంటల పరిస్థితి గురించి కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగారు. మామిడి రైతులకు అన్నివిధాలుగా సహకరించాలని ధరల విషయంలోనూ తూకాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తనాలు పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని దాంతోపాటు ఇతర విత్తనాల గురించి ప్రశ్నించిన కలెక్టర్ వీటిని సక్రమంగా పంపిణీ చేయాలని సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకున్న విధంగా పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో కలిసి డ్రోన్ కెమెరాల ద్వారా పురుగు మందుల స్ప్రే గురించి అందుకు కావలసిన అర్హత కలిగిన లబ్ధిదారుల గురించి వివరాలు సేకరించి రైతులకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి ఇటీవల మంజూరు చేసిన ఆస్తులను సక్రమంగా వాడుతున్నారా లేదా అని ఒక నివేదికను క్షేత్రస్థాయి నుంచి పరిశీలించి ఇవ్వాలనన్నారు. యంత్రసేవా పథకానికి సంబంధించి పూర్తిస్థాయిలో దరఖాస్తులు రావడం జరిగిందని త్వరలో మంజూరు కానున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో పాలవెల్లువ కార్యక్రమం గురించి మాట్లాడారు. కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం మరింత బాగా అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రైతు భరోసా కేంద్రాల పరిధి నుంచి పాలవెల్లువ కార్యక్రమం ఏవిధంగా నిర్వహించబడుతుందని తెలుసుకోవాలనన్నారు. అదేవిధంగా జిల్లాలో పశుగ్రాసం కోసం 512 టన్నుల విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని పశువుల దాణా విషయంలో ఎప్పటి కప్పుడు నివేదికలు తెప్పించుకొని పరిశీలించాలని సంబంధిత అధికారి చంద్రశేఖర్‌ను ఆదేశించారు. జిల్లాలో 37,000 ఎకరాలలో పట్టు పురుగుల పెంపకం జరుగుతోందని సుమారు కుప్పం ప్రాంతంలోని 4వేల షెడ్లలో 15వేల హెక్టార్లు లో సాగు చేస్తున్న పట్టు పురుగుల పెంపకం కార్యక్రమం జరుగు తోందని జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారి శోభారాణి వివరించారు. మత్స్య శాఖను కలెక్టర్ సమీక్షిస్తూ చేపల అభివద్ధి కోసం పలు పథకాలు చేపట్టడం జరిగిందని అభివద్ధితోపాటు ఈ వ్యాపారాన్ని నమ్ముకున్న వారినీ అన్నివిధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని ఇందుకోసం పలు ప్రాంతాలలో అమ్మకం కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో 238 చెరువులు ఒక రిజర్వాయర్ ఉన్నాయని వీటి ద్వారా చేపలు లభిస్తున్నాయని డిడి ఫిషరీస్ రవికుమార్ రెడ్డిని కలెక్టర్ కు వివరించారు.

టెన్త్ సిబిఎస్ఈ పరీక్ష ఫలితాల్లో

'అమరరాజా' విజయ కేతనం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

శుక్రవారం విడుదలైన పదవ తరగతి సిబిఎస్ఈ పరీక్ష ఫలితాలలో దిగువమాఘంలోని అమరరాజా విద్యాలయం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో విజయదుంధుభి మ్రోగించారు. ఈఫలితాలలో వైఆర్.యశ్విత 484 మార్కులతో మొదటి స్థానం, పి.కెల్విన్ ఓం 452మార్కులతో రెండవ స్థానం, పి.బంద 447 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. అమరరాజా విద్యాసంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు, గల్లా అరుణకుమారి విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయశ్రీ హర్షం వ్యక్తం చేశారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక 34వ డివిజన్ తేనబండ ధర్మరాజుల గుడి సమీపంలో రెడ్డమ్మ ట్రస్ట్ నేతృత్వంలో ఏర్పాటు చేయనున్న ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రెడ్డమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు సేవా కార్యక్రమలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ ఛైర్మెన్ అడ్వకేట్ త్రిమూర్తి మాట్లాడుతూ రెండు డివిజన్లలోని పేద ప్రజల కోసం రెడ్డమ్మ ట్రెస్ట్ సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రెడ్డమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, త్రిమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జీవో నెం.1 రద్దు పై సిపిఎం హర్షం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్రంలో కూడళ్ళు, బహిరంగ ప్రదేశాల్లో రోడ్డు షోలు, సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం.1ను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయకుండా రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను నిరంకుశంగా అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నం.1కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అయినా ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాడకుండా మరింత పటిష్టంగా జీవోను అమలు చేయాలని చూసిందన్నారు. మంత్రుల పర్యటనల పేరుతో ముందస్తు అరెస్టులు, గహనిర్బంధాలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రజల నిరసనలను లెక్కచేయని వైసిపి ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. ఇకన్కెనా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకడలు విడనాడి పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడే చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం

చిత్తూరుఅర్బన్: జీవో నెం1ను హైకోర్టు రద్దు చేయడంతో శుక్రవారం సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సభలు, సమావేశాలు, రోడ్ షోలు, బహిరంగసభలు పెట్టకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో1 భావప్రకటనకు, స్వేచ్ఛకు భంగం కలిగించందని దీన్ని హైకోర్టు రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠమని అన్నారు.

రాక్షస పాలనపైన రాజ్యాంగం సాధించిన విజయం

చిత్తూరు అర్బన్: ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు జీవో నెంబర్ - 1ని కొట్టి వేయడం రాక్షస పాలన పైన, రాజారెడ్డి రాజ్యాంగం పైన భారత రాజ్యాంగం సాధించిన విజయం అని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ ,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ,చిత్తూరు మాజీ మేయర్ కటారి హేమలత అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలను నోరు ఎత్తకుండా చేసి పరిపాలన సాగించాలన్న జగన్మోహన్ రెడ్డి కుట్రని న్యాయస్థానాలు ఎండ కట్టిందని అన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాజుర్ బాలాజీ, మోహన్ రాజ్, దుర్గా చౌదరి పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి

జీవో నెం.1 కొట్టి వేయడం హర్షనీయం: అమర్‌నాథ్‌రెడ్డి

పలమనేరు: దోపిడీలు, మోసాలు, నేరాలను కప్పిపుచ్చుకునేందుకే జగన్‌మోహన్‌రఎడ్డి చీకటి జీవోల కుట్రకు తెరలేపారని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1ను హైకోర్టు కొట్టివేయడాన్ని ఆయన స్వాగతించారు. అందులో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్ షోలు, సభల ద్వారా పెంచిన పన్నులు, ఛార్జీలు, దోపిడీలు, మోసాలు బయటపడతాయని భయంతో జీవోనెం.1 జగన్‌రెడ్డి తీసుకొచ్చారని అన్నారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్, డ్రగ్స్, ఎర్రచందనంలో లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని నవరత్నాలు కాస్త నవ మోసాలుగా మారిపోయాయి అన్నారు. ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఆరెస్టులు, అక్రమ కేసులతో పాటు పాదయాత్రలు ర్యాలీలపై నిషేధాలు విధిస్తూ నియంతల్లా ప్రవర్తిస్తున్న పాలకులకు ప్రజలే అంతిమ తీర్పునిచ్చి ఇంటికి సాగనంపుతారని అన్నారు.

జీవో నెంబర్ 1 రద్దు మంచి నిర్ణయం

పుంగనూరు: జీవో నెంబర్ 1 రద్దు చేయాలని హైకోర్టు మంచి తీర్పు ఇచ్చిందని ప్రియాంక సేవాదళ్ అధ్యక్షులు సజ్జాద్ బాష శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పట్ల ఉద్యమాలు, సభలు సమావేశాలు సహజంగా నిర్వహిస్తారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ వన్ అమలు చేయడంపై గతంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయన్నారు. ఈవిషయంపై న్యాయస్థానం ఆశ్రయించగా మంచి తీర్పు ఇవ్వడం జరిగిందని ప్రజాస్వామ్యం విజయం సాధించిందని తెలిపారు.

కౌమార దశ బాలికలు, గర్భిణులకు

వైద్యసేవలు అందించండి: ట్రైనీ కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి మండలస్థాయిలో కౌమారదశ బాలికలు, గర్భవతులు, పోషకాహార లోపమున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్యసేవలు అందించాలని ట్రైనీకలెక్టర్ వై.మేఘస్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులకు సుస్థిర అభివద్ధి లక్ష్యాల సేవలపైన అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణా కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ 2023వ సంవత్సరం నాటికి సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనలో ప్రతి జిల్లాలో 17 సుస్థిర అభివద్ధి లక్ష్యాలు సాధించే క్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నాలుగు లక్ష్యాల సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్త, ఆరోగ్య కార్యకర్త టీచర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. తద్వారా సుస్థిర అభివద్ధి సేవలు ప్రజలకు సంపూర్ణంగా అందించవచ్చునని తెలిపారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నగరి: నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని.. రాబోవు విద్యాసంవత్సరం ప్రారంభానికి పాఠశాలను సర్వాంగ సుందరంగా తయారుచేయాలని నగరి ఎంఈవో శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని మునెప్పనాయుడు కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆమె పర్యవేక్షించారు. పనుల నాణ్యతపై ఆరా తీశారు. మునెప్పనాయుడు కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో పనులు అత్యంత వేగంగా నిర్వహిస్తూ ఒకేరోజు మరుగుదొడ్లు, అదనపు తరగతి గది రెండింటినీ స్లాబ్ వేయడంపై అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవన్ కుమార్, పాఠశాల ఛైర్మన్ భువనేశ్వరి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఏలుమలై, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, గ్రామస్థులు హరిబాబు, విజయ్, వెంకటేష్, రోశి తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పులిచెర్ల: వైద్య రంగంలో నర్సుల సేవలు ఎనలేనివని ఈవోపీఆర్డీ రాజశేఖర్‌బాబు, సర్పంచ్ షకూర్, ఈవో యుగంధర్ తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు సచివాలయంలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏఎన్ఎం షబాన, లావణ్యను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ నర్సుల వత్తి ఎంతో గౌరవమైందని, దేవతామూర్తుల రూపంలో కనిపిస్తారన్నారు. నర్సులు రాత్రీ పగలు తేడాలేకుండా రోగులకు సేవ చేస్తూ నర్సు వత్తికి వన్నె తెస్తున్నారన్నారు. నర్సుల సేవలను పలువురు వక్తలు కొనియాడారు. జూనియర్ అసిస్టెంట్ అమానుల్లా, సచివాలయ సిబ్బంది ప్రకాష్, భరత్ పాల్గొన్నారు.

జీవో 1 రద్దుకు టీడీపీ నాయకుల హర్షం

ప్రజాశక్తి-నగరి: జీవో నంబరు ఒకటిని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ నగరిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నగరి పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, చిత్తూరు పార్లమెంట్ సెక్రటరీ రొక్కం బాలాజీ, నాయకులు జ్యోతి నాయుడు, నారాయణస్వామి నాయుడు, అల్లిముత్తూ, కరగంట పురం అశోక్, బీపీ ఆర్ముఖం, ఎంబీ సలీం, ఆర్ముగం, ఢిల్లీ, కన్నయ్య, శ్రీధర్, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పలమనేరును చూద్దాం..!

ప్రజాశక్తి-పలమనేరు: ప్లాస్టిక్ రహిత పలమనేరును చూడాలని.. వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పలమనేరు ఎఫ్ఆర్వో నయీమ్ ఆలీ తెలిపారు. శుక్రవారం పట్టణంలో అటవీ అధికారులు చేపట్టిన లైఫ్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా వైట్ సైడ్ గార్డెన్ ఆర్ఎఫ్‌లో ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు బాటిల్స్ ను తీసివేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణం కాలుష్యం కాకుండా ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నీటిని, కరెంటును వథా చేయరాదని.. పొదుపు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీవాణి కాలేజీ ప్రిన్సిపల్ కష్ణమూర్తిరెడ్డి, విద్యార్థులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి-సోమల: గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి రామకష్ణ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాలలో విద్యార్థులచే పుస్తక పఠనం, పాటల పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

వ్యవసాయ మండలి సమావేశం

ప్రజాశక్తి- సోమల: ప్రతినెలా 12వ తేదీ నిర్వహంచే వ్యవసాయ సలహామండలి సమావేశాన్ని మండల కేంద్రమైన సోమల రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. గత సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలు సూచనలను యథావిధిగా కొనసాగించారు. మల్బరీ సాగుపై రైతులు మక్కువ చూపాలని, పంట పొలాలపై అడవి జంతువుల దాడి నుండి సోలార్ ఫెన్సింగ్ రాయితీపై ప్రభుత్వం ఇవ్వాలని, చిరుధాన్యాలు పండించేందుకు రైతులు ఆసక్తి చూపాలని గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలనే తిరిగి చర్చించి మమా అనిపించారు. నూతన పాసు పుస్తకాలు చేయించుకున్న రైతులు రైతు భరోసా లబ్ధి పొందడానికి ఈనెల 18వ తేదీలోపు వారివారి రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య

కార్వేటినగరం

వెదురుకుప్పం



పుంగనూరు

ప్రజాశక్తి- కార్వేటినగరం: బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని ఎంపీడీవో మోహన మురళీ అన్నారు. శుక్రవారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి బడిఈడు పిల్లలను విధిగా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అవగాహ కల్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులను ఏ తరగతి నుంచి వచ్చారో అదే తరగతిలో చేర్పించుకోవాలని ఆదేశించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి పాఠశాలల్లోను విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వీటి కోసం ప్రైవేటు పాఠశాలల సిబ్బంది నిర్వహించే ప్రచారం తరహాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ లక్ష్మీపతి, ఏఈ నాగభూషణం, అంగన్వాడీ పర్యవేక్షకురాలు ఇందిరా, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి మండలంలోని బిఎంవి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నీరుగట్టు సురేంద్ర, అంగన్వాడీ టీచర్ జ్యోతి, కమ్మకండిగ గ్రామానికి వెళ్లి శుక్రవారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామపెద్దలు, పిల్లల తల్లిదండ్రులతోనూ చర్చించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల తేడాలను వివరించారు. ప్రభుత్వ బడులలో నేడు ఉన్న సౌకర్యాలను గురించి జెవీకే కిట్, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి లాంటి పథకాలను గురించి వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఐదుగురు పిల్లలకు అడ్మిషన్ ఇప్పించారు. ప్రధానోపాధ్యాయులు బత్తల శంకర్, పీతాంబర్ రెడ్డి, సరస్వతి, ధనంజయులు, డాక్టర్ బండి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: కార్పొరేటు పాఠశాలలకు మించి మెరుగైన ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గూడూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2022 – 23 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల మండలంలోని అన్ని పాఠశాలల కన్నా అత్యధిక మార్కులు సాధించిందని చెప్పారు. గగన్ కుమార్ 573, రూపేష్ రెడ్డి 569, బాలాజీ 562, హరియతీశ్వర్ 554, తేజస్వి 548, భావన 508 అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ప్రథమ శ్రేణిలో 32 ద్వితీయశ్రేణిలో 12, తతీయ శ్రేణిలో 5 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. తల్లిదండ్రుల విద్యాకమిటీ చైర్మన్ రమణప్ప, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జీవి.రమణ, రాజేష్ నర్సింహులు, రఘు, సురేష్‌రెడ్డి, అమర్నాథ్ పాల్గొన్నారు.

పరమహంస యోగానంద విద్యాలయంలో వందశాతం ఫలితాలు

ప్రజాశక్తి-శాంతిపురం: సీబీఎస్‌సీ పదో తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీశ్రీ పరమహంస యోగానంద విద్యాలయం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో విజయభేరి మోగించారు. పాఠశాలలో మొదటి ర్యాంక్ పి.వర్షినిరాయ్ 95 శాతం, రెండో ర్యాంక్ పి.అచ్యుత్‌సాయి రామ్ 94 శాతం, మూడో ర్యాంక్ ఎం.జి. జశ్వంత్ 89 శాతం సాధించారు. పాఠశాల ఛైర్మన్ గోపాల్ అగర్వాల్, జాయింట్ కరస్పాండెంట్ రాధాకష్ణన్, ప్రిన్సిపల్ ఆజాద్ హుసేన్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపల్ ఆజాద్ హుసేన్ మాట్లాడుతూ శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతను వరుసగా 18వ బ్యాచ్ విద్యార్థులు సాధించారని.. విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణను నేర్పడంలో విద్యా సంస్థలు ముందుంటాయని తెలిపారు.

'మంగళ్' విద్యార్థుల విజయభేరి



ప్రజాశక్తి- పూతలపట్టు: శుక్రవారం విడుదల చేసిన సీబీఎస్సీ 10, 12వ తరగతుల పరీక్షా ఫలితాలలో మండలంలోని పేటమిట్టలో గల మంగళ్ విద్యాలయం విద్యార్థులు అధిక మార్కులు సాధించి విద్యాలయ ఘనకీర్తిని చాటారని విద్యార్థులను, ఉపాధ్యాయ బందాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గల్లా రామచంద్ర నాయుడు అభినందించారు. పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ ఢంగా మోగించారని తెలిపారు. 10 తరగతి పరీక్షల్లో ఎం.భవ్యశ్రీ 490 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని తెలిపారు. అలాగే కె.లోక్‌ప్రకాష్ 483, కె.గుణవిష్ణు 474, బి.హేమసాహితి 474, టి.చందన 472 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఎంపీసీ గ్రూపులో యస్.హేమంత్ కుమార్ రెడ్డి 500 మార్కులకు గానూ 474 మార్కులు, బైపిసి గ్రూపులో ఆర్.చరిత 431 మార్కులు, సిఈసి గ్రూపులో బి.గ్రీష్మ 427 మార్కులు, ఎంఈసి, గ్రూపులో జి.హర్షిత్ నంద 463 మార్కులు సాధించి పాఠశాల ఘనత పెంచారని అన్నారు.

25 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి– నగరి: గాలి ముద్దు కష్ణమ నాయుడు 76వ జయంతి సందర్భంగా గాలి జగదీష్ యువసేన ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈనెల 25వ తేదీ నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు గాలి జగదీష్ తెలిపారు. వీటికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాలి జగదీశ్ మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలోని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 25న టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని, ఆసక్తి గల క్రీడాకారులందరూ పాల్గొనాలని కోరారు.

మేలుజాతి దూడలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మేలు జాతి పేయి దూడలను సంరక్షించాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర అన్నారు. శుక్రవారం మండలంలోన బోడబండ్ల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో పశుసంతతి పరిశీలన పథకం కింద జెర్సీ దూడల ప్రదర్శన నిర్వహించారు. వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర మాట్లాడుతూ గ్రామంలోని 70దూడలలో మేలుజాతి దూడలని పశు వర్ధకశాఖ ఎంపిక చేసి బహుమతులు వాటికి ఇంకా మెరుగ్గా తయారయ్యేందుకు మందులు దాణా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ విజయమోహన్, పిటిపి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అసీఫ్ రైతులకు గోపలమిత్రకు సూచనలు పథకాల వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, ఎంపిటిసి హరి, పశు వైద్యులు ఝాన్సీ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి గోపలమిత్రా, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పేదలను ఆదుకోవాలని ఎన్నారై కొల్లేరు కళ్యాణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై వల్లేరు కళ్యాణ్, కుమార్తె వల్లేరు విభ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వల్లేరు కళ్యాణ్, వల్లేరు బాలచంద్ర నాయుడు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్గో సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పట్టణంలో ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ కార్యాలయాన్ని డిఎం రామకృష్ణతో కలిసి తనిఖీ చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో కార్గో సర్వీస్ ద్వారా ఆర్టీసీకి పెట్టుబడి లేని ఆదాయం రూ.179 కోట్లు వచ్చిందని తెలిపారు. ప్రజల సహకారంతో కార్గో సేవలను మరింత విస్తరిస్తున్నట్లు, పైలెట్ ప్రాజెక్టుగా పెద్దనగరాల్లో ఇంటి వద్దే పార్సిల్ బుక్‌చేసుకుని కావలసిన చోటకు డోర్‌డెలివరీ చేస్తున్నామన్నారు.

పార్టీలు కాదు.. అర్హతే ప్రామాణికం

ప్రజాశక్తి-నగరి: పార్టీలు కాదు.. అర్హతే ప్రామాణికమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి రెండో వార్డు కాకవేడు సచివాలయ పరిధిలోని ఒంటిండ్లు, మిట్టిండ్లు, కాకవేడు దళితవాడ, బీసీ కాలనీల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు. అనంతరం ఇంటింటికీ పర్యటించి ప్రజలసమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల బాగోగులనే ఆలోచిస్తూ జగనన్న ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే జగనన్నకు ప్రజలందరూ అండగా నిలిచి మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ ఛైర్మన్ వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ డీఈ శంకరమ్మ, మెప్మా అధికారి సునీత, పార్టీ నాయకులు మునివేలు, రాజముత్తు, బాలవర్ధనరాజు, చిన్నదొరై, ఖాజా, సూర్యకుమార్, ధనంజయులు, ప్రకాష్, మణి, ధనంజయులు, అయ్యప్ప, వేలు, కుమరేశన్, నరేష్, అన్నాదొరై, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల అనుమతుల్లేకుండానే పనులు

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: 'సర్పంచ్ అనుమతి లేకుండానే అన్ని నిర్మిస్తున్నారు.. ఇక నేనెందుకు..' అని కొత్తపల్లి సర్పంచ్ డివి.ఢిల్లయ్య మండల మీట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండల కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ ఢిల్లీయ్య మాట్లాడుతూ... సర్పంచ్ తన అనుమతి లేకుండానే ఇల్లు నిర్మిస్తున్నారని, ఎక్కడబడితే అక్కడ గోతులు తోవుతున్నారని వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ఎంపీపీ సరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలన్నీ ప్రతిఇంటికి చేరేలా అధికారులు, సర్పంచులు చొరవ తీసుకోవాలని తెలిపారు. వేసవికాలం సందర్భంగా తాగునీటి ట్యాంకులు 40 మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులుంటే తమ దష్టికి తీసుకురావాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ తెలిపారు. కటికపల్లి సచివాలయ నిర్మాణం పనులు నత్తనడక సాగుతున్నాయని, నెలవాయి, ఎస్ఆర్ పురం సచివాలయ నిర్మాణపనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయన్నారు. వీటిపై చొరవ చూపాలని సర్పంచులు అధికారులను కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఓ కష్ణయ్య, తహశీల్దార్ లోకనాథ పిళ్లై, ఆరిమాకులపల్లి వైద్యాధికారి గౌరీ, పశువైద్యాధికారి నందిని, విద్యుత్‌శాఖ ఏఈ గిరి, ఆర్డబ్ల్యూసీ ఏఈ రమేష్, పిఆర్ఏఈ మునిరాజా, సర్పంచుల సంఘ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయాలని కట్టమంచిలో నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు కట్టమంచి రోడ్డు నుండి సాంబయ్య కండ్రిగ వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతూ బహుజనల ఐక్యవేదిక అధ్యక్షులు రంగా రమణారావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం కటమంచలోని దళితవాడలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమణారావు, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు లు మాట్లాడుతూ సుమారు గత 15 సంవత్సరాలుగా కట్టమంచి నుండి సాంబయ్య కండ్రిగ వరకు వెళ్లే రహదారిలో పెద్దపెద్ద వాహనాలు, కంటైనర్లు, ట్యాంకులు, గ్రానైట్ లారీలు వెళ్లి రోడ్లు పాడై గుంతలుగా ఏర్పడడంతో వర్షం వచ్చినప్పుడల్లా గుంతల్లో నీళ్లు నిల్వచేరి ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అనేక దఫాలుగా అధికారుల దష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు కూడా ఎలాంటి చర్యలకు నోచుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు దీన కుమార్, భార్గవ్, జాఫర్, సురేంద్ర నాయుడు, కట్టమంచి డెవలప్మెంట్ కమిటీ నాయకులు అరుణాచలం, ఏకాంబరం, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రావు, రవి, మధు, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అందించాలి

ప్రజాశక్తి- వెదురుకుప్పం

డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నెలవారీ సమీక్ష సమావేశంను కడప ఆర్జేడీ డాక్టర్ పి.బాబు సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్జేడీ కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్, సైన్సు లాబోరేటరీలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాలేజీని కొత్తగా ఏర్పాటు చేసినప్పటికీ బాగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అలాగే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి విధంగా అధ్యాపకులు కషి చేయాలని, అధ్యాపకులు పరిశోధనపైన దష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈకళాశాలలో నిర్వహిస్తున్న కోర్సులలో వచ్చే సంవత్సరంలో డిగ్రీ హానర్స్ ఎంచుకోవాలని తెలిపారు. సమావేశంలో వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ వి.ప్రభాకర్ రావు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశు, సిఎస్‌పి కోఆర్డినేటర్ డాక్టర్ కె.శంకర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-సోమల: పొదలకుంటపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి చరణ్ (16) సమీపంలోని కొర్ల గుంట ప్రాజెక్టులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. గ్రామానికి చెందిన ధనుంజయకు ఇద్దరు కుమారులు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రెండో కుమారుడు చరణ్ వేసవి సెలవులకు కూలీ పనులకు వెళుతూ శుక్రవారం పని ముగించుకుని స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలోని ముళ్ల కంపలు షర్టుకు తగులుకొని పైకి రాలేక మునిగిపోయాడు. విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్థుల సాయంతో చరణ్‌ను బయటకు తీయగా అప్పటికే మృతిచెందాడు. కుమారుడి మృతదేహాన్ని చూడగానే తల్లిదండ్రులు బోరున విలపించారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని మాదనపల్లె పంచాయతీ పరిధిలోని చింతపల్లికి చెందిన ఓ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జంగాలపల్లె గ్రామ సమీపంలోని చెరువులో రహస్యంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వివరాలిలా.. శుక్రవారం సాయంత్రం అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేయగా ఐదు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6500 నగదు స్వాధీనం చేసుకున్నామని, వారిని రిమాండు నిమిత్తం పుంగనూరు కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి–పుంగనూరు జాతీయ రహదారిలో బైరెడ్డిపల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.పాతూరునత్తం గ్రామానికి చెందిన సూర్య(26), చిదంబరం(30) గాయపడటంతో బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

లారీని ఢీకొని మరో ఇద్దరికి...

ప్రజాశక్తి-బంగారుపాలెం: లారీని టాటా ఏసీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని నలగంపల్లి ఫ్లైఓవర్‌పై జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బంగారుపాలెం నుండి చిత్తూరుకు వెళ్తున్న టాటా ఏసీ చిత్తూరు నుండి పలమనేరు కు వెళ్తున్న లారీని రహదారికి వ్యతిరేక మార్గంలో వెళ్తూ ఢీకొన్నాడు. ప్రమాదంలో నాగరాజుతోపాటు సహాయకుడు తీవ్రంగా గాయపడ్డారు. బంగారుపాళెంలో ప్రథక చికిత్స అనంతరం వేలూరు నారాయణ హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘర్షణలో వృద్ధుడి మృతి

ప్రజాశక్తి-బంగారుపాలెం: భూతగాద ఘర్షణలో ఓ వద్ధుడు మతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కొదల మడుగు పంచాయతీ సామ్నేన మిట్ట వద్ద జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మొగిలయ్యకు భూతగాదాలు జరుగుచున్నాయి. సుబ్రమణ్యంకు కోర్టులో భూమిపై హక్కు ఉందని తీర్మానించారు. ఈ విషయంపై శుక్రవారం ముగ్గురు వాదులాడుకోవడంతో వెంకటేష్, మొగిలప్పలు సుబ్రహ్మణ్యంను తీవ్రంగా కొట్టారు. దీంతో సుబ్రహ్మణ్యం తీంగా గాయపడ్డాడు. బంగారుపాళెం ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుబ్రహ్మణ్యం మతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ ...

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం తిమ్మానాయనపల్లి పంచాయతీ కురవపల్లి గ్రామానికి చెందిన చెంగయ్య కుమార్తె గోవిందమ్మ(47) గత నెల 23వ తేదీ ఇంటి నుండి పొలం వద్దకు వెళ్లి ఆ తరువాత ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలలో వెతికారు. అనంతరం సదుం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మే 11వ తేదీ సోమల మండలం ఆవులపల్లె గ్రామ సమీపంలోని పెద్ద ఉప్పరపల్లి కు చెందిన అంజాద్‌బాషా పొలంలోని బావిలో మహిళ మృతదేహం ఉందని సమాచారం తెలియడంతో గోవిందమ్మ తండ్రి వెళ్లి పరిశీలించగా తమ కుమార్తెగా నిర్ధారించాడు. మతిస్థిమితం లేని తమ కుమార్తె ఇంటి నుండి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించి ఉండవచ్చని సోమల పోలీసులకు తెలిపాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కామాంధుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలోని నీళ్ల కుంటగ్రామంలో ఓ బాలికపై అత్యాచారం చేసిన నాగరాజు అనే కాంమాంధున్నీ కఠినంగా శిక్షించాలని ఐద్వా, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి మాట్లాడుతూ బాలికకు మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన కామాంధుడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి అన్నూరి ఈశ్వర్ మాట్లాడుతూ సమాజంలో అనేకచోట్ల బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పరామర్శించారు. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా, పాకాల సుబ్రహ్మణ్యం, రాజా, గుర్రం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'అన్యాయంగా ఇంటి స్థలాన్ని అమ్మేశారు'

ప్రజాశక్తి- పలమనేరు: అన్యాయంగా తన ఇంటి స్థలాన్ని అమ్మేశారని తనకు తగిన న్యాయం చేయాలని ఓ మహిళ జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ బందాన్ని ఆశ్రయించింది. శుక్రవారం పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి గ్రామానికి చెందిన సెల్వరాజ్ భార్య రత్నమ్మ జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ బృందాన్ని ఆశ్రయించి జరిగిన అన్యాయంపై వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఇంటి స్థలం లేని కారణంగా రోడ్డు పోరంబోకు స్థలంలో నివసిస్తుంటే 2007 సంవత్సరంలో ప్రభుత్వం వారు సర్వే నెంబర్ 248/3లో ప్లాట్ నెంబర్ 34గా మంజూరు చేశారని తెలిపారు. పట్టా ఇచ్చిన కొద్దిరోజుల వ్యవధిలో తన భర్త సెల్వరాజు విద్యుత్ షాకుకు గురైనారని, అప్పట్లో ఆసుపత్రి వైద్యం కోసం మాగ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంకు రూ.10వేలకు తాకట్టు పెట్టానని వివరించారు. కూలిచేసి మిగలపెట్టిన డబ్బులు రూ.10000 సుబ్రహ్మణ్యంకు చెల్లించినప్పటికీ భూమి పత్రం మాత్రం తిరిగి ఇవ్వలేదని తెలిపారు. ప్రస్తుతం ఆ పత్రాన్ని సాకుగా చూపి సుబ్రహ్మణ్యం చంద్రమ్మకు ఆమె హేమచంద్రకు అమ్మేశారని, ఆ విషయాన్ని అడిగితే మూడు కుటుంబాలు వారు తన కుటుంబం పైకి దౌర్జన్యానికి వచ్చి కొడుతున్నారని కంటతడి పెట్టింది.